SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

సుబ్రహ్మణ్యేశ్వర, విష్ణుభట్ల

దుర్మార్గచరిత్రము

ఏలూరు, 1906

Record no. 344

Subrahmaṇyēśvara, Viṣṇubhaṭla

Durmārgacaritramu

Ēlūru, 1906

Record no. 344

Bibliographic Record Target

సుబ్రహ్మణ్యేశ్వర, విష్ణుభట్ల.
దుర్మార్గచరిత్రము / విష్ణుభట్ల సుబ్రహ్మణ్యేశ్వరునిచే రచింపఁబడినది.- ఏలూరు : మంజువాణీముద్రాక్షరశాల, 1906.
63 p. ;16 cm.
Record no. 344

Subrahmaṇyēśvara, Viṣṇubhaṭla.
Durmārgacaritramu / Viṣṇubhaṭla Subrahmaṇyēśvarunicē racimpaṁbaḍinadi.- Ēlūru : Mañjuvāṇīmudrākṣaraśāla, 1906.
63 p. ;16 cm.
Record no. 344

A FOOL
&
HIS FAMILY.

దుర్మార్గచరిత్రము

పూర్వముకంటె నెక్కువచేర్చి

విష్ణుభట్ల సుబ్రహ్మణ్యేశ్వరునిచే రచింపఁబడి.

ఏలూరు.

మంజువాణీముద్రాక్షరశాలయందు
ముద్రించి ప్రకటించఁబడినది.

1906 సం॥

Price 4 As.

శ్రీరస్తు.

దుర్మార్గచరిత్రము.

పూర్వమునకంటె నెక్కువచేర్చి

పిష్ణాభట్లసుబ్రహ్మణ్యేశ్వరునిచే రచింపఁబడి

ఏలూరు.

మంజువాణీముద్రాక్షరశాలయందు

ముద్రించిప్రకటించడమైనది.

1906 సం॥

శ్రీ

సప్తకోటీశ్వర స్వామినేనమః.

దుర్మార్గచరిత్రము.

శ్రీమానితధవళాంగా।
వామోన్నతవృషతురంగవసధనిషంగా।
ధీమన్మనోబ్జభృంగా।
కామాంగవిభంగమల్లికార్జునలింగా॥ 1

వ॥ అవధరింపుము సకలదుర్గుణ ధుర్యుండగు సాతాని చెవిటిబస
వయ్యాచార్యవర్యునకు హీనవిశ్వస్త్రాభుజంగుండగు జంగమ
మూగపెరుమాళ్ళలింగమిట్లనియె॥ 2

సీ॥ భుగభుగధ్వనియుతభూరివైశ్వానర,
జ్వాలాంతగతకుణపవ్రజంబు।
బహుతరజీర్ణశూర్పచ్ఛన్నదగ్ధాస్థి,
సహితదుర్గంధభస్మవ్రజంబు।

సర్వదగ్ధవిదళితానేకవంశభి,
త్తిచయసంవ్యాప్తసూత్రవ్రజంబు।
బల్యన్నభక్షణప్రచురలాలసకూజి,
తబకాకశాఖిష్ఠగృధ్రవ్రజంబు॥

గీ॥ విపులఫేరవరవభయవిశ్రుతంబు।
లాన్యభూతప్రభూతభీలాలితంబు।
విమలగంగాతరంగమహితాని।
లాభిహతపితృవనభూతలాంతమందు॥ 3

వ॥ సత్యవచన సముద్భూత సమజ్ఞాసాంద్రుండగు హరిశ్చంద్రుం
డున్న సమయంబున నజ్ఞానవిలోకియగు నవివేకియన ధరామ
రుండరుదెంచి సపర్యలనానందిత హృదయారవిందుండయ్యె
నయ్యెడ నద్ధరణీపురందరుండు తనడెందంబునంగల కొంద
లంబునంగుంది కందినయనారవిందంబుల నశ్రుబిందుసందో
హంబులుచిందమందమందస్వరంబున నవ్వసుంధరాబృందార
కునితోడ నిట్లనియె॥ 4

క॥ దారుణివిభవముబంధుల।
దారనుబుత్త్రునీడఁబాసితప్పని ముప్పన్।
ఘోరశ్మశానమునసే।
హారముగనుసన్నుఁబోలు వాఁడుంగలఁడే॥ 5

క॥ విభవాన్వితమద్వంశ।
ప్రభువులలోలెక్కకొక్కప్రభువైననుశో।

కభరయుతుండు "సభూతో।
నభవిష్యతిమత్సమోస్తు" నాజనువిభో॥ 6

వ॥ అనిననవివేకి యిట్లనియె॥ 7

చ॥ ఒకతఱిచండుఁడైనరవియొక్కతఱిఙ్ఖరకాంతిఁబాయఁడే
యొకతఱివెల్గుచున్నశశియొక్కతఱిన్ గృశతన్వసింపఁడే।
ప్రకటితశౌర్యసంపదలు పాయుచువచ్చుచునుండుఁగావునన్।
వికలతనొందకయ్యగననెంతటివారలుఁగష్టమొందరే। 8

గీ॥ కాంతలనుబాసి పదవులఁగరమువోసి।
విపినములడాసిపొందుచు నెపుడుగాసి।
హరిహరబ్రహ్మలుంగూడ సహరహంబు।
మనుటపూర్వకాలమునందు వినమెకనమె॥ 9

క॥ అనవినియినకులచంద్రుఁడు।
మనమునఁగడువింతనొంది మన్ననబల్కెన్।
వినుపింపుమయ్యయీకథ।
గనవారలకష్టములకుఁ గారణమెదో॥ 10

క॥ నావినిభూసురపశ్వుఁడు।
భావంబుననుబ్బి యిట్లుపలుకఁదొడంగెన్।
శ్రీవిన్ దుర్మార్గాఖ్యుని।
భూవిభునిప్రభుత్వమందుఁబుట్టెంజెట్టల్॥ 11

వ॥ అనినసమ్మహీధవుండిట్లనియె,దుర్మార్గుండనుతేడెవండు,వానిరా
జ్యంబెట్టిది, పత్తనంబేది యతనిరాజ్యంబువలనముప్వురవేల్పు

ల కెటులవెతలుపుట్టెఁ నవిస్తరంబుగ జెప్పవేయనినమ్మహీను
రుండిట్లనిచెప్పఁదొడంగె॥ 12
శా॥ శ్రీమద్వాయసఘూకఘూర్ణితవిపచ్ఛిద్రిపూర్ణగేహంబునన్।
ద్ధామత్వ్రిత్రిచతుష్షడష్టదశశాద్రిద్రప్రక్రియాత్యంతమః।
ఖామంగళ్యవికీర్ణధిష్ణ్యమునునానామేయవన్యామయా।
స్థేమస్వాంతమరంతతాపస్పృగణాశ్రేష్ఠంబపౌఖ్యాఖ్యచేఁ॥
ఆ॥ ఒక్కకోటికయొలయు నొగిమెఱుంగుడుబుఱ్ఱ
ములడ్డిచీకువాలు మొనయవెలుఁగు
నోజఁజీలికన్ను తేజునసబుబరం
బగుచుపీటి పజలుమిగులఁబొగడ॥ 14
క॥ మెకుఁగుడులుజీలులూఖులు।
పరిసృపములురగవరులుఁజలువగుణాల్ వా
గురికలుఁగడుమిస్తలమే
పరులుస్గలవా పురమున బహుసంఖ్యలుగన్ 15
గీ॥ మొండిగోడలు చవుడులుసందుదొడ్లు
పాడుబొందలు మిట్టలుపల్లములును
గలతెరవులును బందులుకలఁచునట్టి
గుంటలేవంకనుండును గోట్లకొలది॥ 16
గీ॥ ఇట్టిపురమునఁ గుజనులయినట్టిపెద్ద
వారువాసంబుగానుండివాంఛతోడ
మిన్నుమన్నునుదెలియక మెలఁగుచుంద్రి
పేడకుప్పలోపురువులవిధముగాఁగ॥ 17

గీ॥ పడుకట్లనవారుల కెమ్ములయిన
నోటిబాజాలకెంతేని లోటునున్న
చావుఁగూడులు కుడిచిఁజన్నగట్ల
మూకకాకులతోఁ గూడపీకబలిసె॥ 18
చ॥ తనపతిదాటెఁబంచోకతెధానుణిగొడ్డువిధానఁజచ్చెఁగా
తనసుతుభ్రష్టుఁడంచోకతెధర్మపురంబున విందుపెట్టుకై
తఃపితయేగెనంచోకతెతల్పఁగనిర్వ్యథిబోట్లుపయికిఁదా
మనయముబట్టిపడ్డపలె నార్చెదరాపురిగీముగీమునన్॥ 19
చ॥ చెలువుదలిస్ఫశోణ మగుచేలము పాదము నంటిశ్రేలకుం।
తలగణఖింతపెంబొదవిధంబునగ్రాలనజస్రమస్రుధా।
రలుఁనయనంబులస్వేదళిత్రావాలవసించుఁగపింగుతోడః।
కృలుముములగొంతి యక్కగలకాలమునాపురిగీముగీమునన్॥
సీ॥ అచటిబాపలకొక్క యక్కరముపాలిక్క,
పొట్టనేమూలను బొడిచిగనిన।
పచటిరాచకొలంబు లన్టియురుకుచుండు,
చీమచిటుకుమన్న జెందిభీతి।
పచటిమూడవకులం బజ్ఞచేతిలోనవై,
కుంతంబుఁజూపించి కొంగ్రుపొమ్ము।
పచటిబల్లిజెలుధ రామకులధనంబుఁ,
బొడిబెల్లమువలెఁ బొక్కుచుంద్రు।
గీ॥ అచటివాగకాంతలుకోతులందమంత।
మించినాట్యంబు సేయుచు మెలఁగుచుంద్రు।

అచటఁబుట్టినబంగారమరయుమన్న।
నచటఁబుట్టినయుక్కునరయఁజెదల॥ 21

గీ॥ పారవైచినవిస్తరిపజ్జచేరి।
కుక్కలొండొండు పోట్లాడుకొనుమాడ్కి।
నాపురవుఁబాఁపలెల్లరుకోపమునను।
బ్రతివిషయమునఁ బోట్లాడిపరగుచుంద్రు॥ 22

గీ॥ కోర్కెనొక్కఁడొక్కఁడు కొట్టుకొనుచునప్డు।
యాలిబూతులలెస్సఁగాఁ బ్రేలికొనుచు।
ముష్టియుద్ధంబు నొనరింత్రు భూదివిజులు।
బడుగులైనను వారలుఁ బిడుగులౌర॥ 23

ఆ॥ దళములిపునిమీఁదతలఁపుసొమ్ములమీఁద।
నుంచికొంగజపము నొనరసలిపి।
వెలియటండ్రియతుల వలెనుఁబీదలసత్త్వ।
కల్లవిధవలచటత్త్వవిబుధులు॥ 24

క॥ బుడిచెంబులు చేతంగొని।
మడిసంచులమూపునిడిమానికలనుఁబోల్।
పొడికాయల రొండినిడి।
బుడబుడసంభాషణలకుఁబోదురుపారుల్॥ 25

తే॥ కాళ్ళనెత్తెత్తివేయుచు గంతులిడుచు।
నింగిచుక్కలనెన్నంగ నేర్పుకలమ।
టంచుదొంగసాత్త్వ్యములాడి సంచరింత్రు।
ధరణిగోముఖవ్యాఘ్రులద్వైతులచట॥ 26

ఆ॥ మోముపట్టఁబట్టనామాలుకడుఁబెట్టి।
జుట్టుసాగదీసి చిట్టుముడిని।
జుట్టియంచుబట్ట కట్టుదుర్వైష్ణవుల్।
పొట్టనక్కరంబు పుట్టకుండ॥ 27

ఉ॥ పేరురమందువేళ్ళతెగవీసెములింగముగట్టిపెద్దఖ।
ర్జూరపునందియుంగరముజుట్టనవేళ్ళికిఁబెట్టివెట్టియా।
చారముబట్టిస్వాస్ములను సావడువేళలనెట్టిపొట్టనిం।
డారఁగనుల్లిగడ్డలను హాయిగతిందురుశైవులప్పురిన్॥ 28

తే॥ మొగమునందునమేలెల్లముద్రలుంచి।
యిలనుగాయత్రిఁజెప్పంగనెచటొవిన్న।
దానివలెనున్నదనియండ్రు ద్వైతులచట।
వసుధబేకులసాకులవారువారు॥ 29

తే॥ అనృతమాడుటే లౌక్యమటంచునెంచి।
పొట్టనేవంకనుబొడిచి పొడిచిగనిన।
నక్కరములేకనేయుండు రచటిలౌక్య।
లక్షరాలవిధవ లయ్యలక్షలేల॥ 30

సీ॥ అందుందుదిరుగాడునడవిపిల్లులజూచి,
గొందెలఁబడుశ్వానబృందములను।
నచ్చటఁగలయూరఁ బిచ్చుకలఁగనియిల్,
చొచ్చెడుశ్యేనసముచ్చయముల।
నవ్వీటఁగలపేడ బుర్వులఁగనిగూళ్ళ,
జివ్వునఁబడుకాలి చివ్వగముల।

నక్కడకలలోన బక్కవారలఁగాంచి,
త్రొక్కుడుల్ పడునట్టి మొక్కలులను।
గీ॥ నిహపరంబులుగా నెంచి యెవ్వరేమి।
సుద్దుచెప్పిననువినక మొద్దులగతి।
శిలలచందానఁ దిండితిప్పలను లేక।
కాలమును బుత్తురచటి నృపాలవరులు॥ 31
తే॥ కోరమీసముల్ దువ్వుచు కుక్కజాతి।
నూరఁబందులపై కెగఁబారనిస్స।
టంచుఁబురికొల్పుదురచటి యవనిపతులు।
మూలనున్న ముసలిదాని మోదినట్లు॥ 32
చ॥ మిరియములున్న వేయనిన మెంతులుగావలె నేయటంచు గొం।
దరుఁగడుమంచియైన తరుద్రవ్యములందునఁజెత్తనించి ఫ।
స్టురకమటంచుఁ గొందరు విశుద్ధపు వస్తువు దెమ్మటన్న మం।
దిరమునకేగి యద్దికొని తెత్తురుకొందరు వైశ్యులప్పురిన్॥ 33
చ॥ హలమను పేరెఱుంగరు బుధావళి పల్కిన భూషణంబులన్।
గలనయినందలంపరరకానికి నెన్నియొ మాలకూడులన్।
జెలఁగి భుజించువారలకు జేతుల నెగ్గుచుఁ జెడ్డసేతులన్।
సలుపఁగడంగుచుండ్రచటి నాలవజాతి విజాతిజాతమై॥ 34
గీ॥ రామరామాయటంచు విశామమేమి।
లేకదశావిధావస్థల లీలబడలి।
యరయసూర్యశ్చ శగ్నిశ్చ యనుచుఁదప్పఁ।
జెప్పుదురు మతిలేమిసచ్ఛిష్యులచట॥ 35

ఆ॥ ఒకనిచూడకుండ సుకనినాహ్వానించి।
యొకనిసరసకేగుచుండి యొకని।
తోడనుగుసగుసలనాడి వేరొక్కని।
కలిసికొంద్రు ధనము గణికలచట॥ 36
గీ॥ గురులఘువులెఱుంగని గొప్పకవులు।
ఆఱుమూడుకలుపలేనియట్టిలౌక్య।
శెట్టు రామశబ్దము రానిపుట్టుశాస్త్రి।
లుండురట నేతిబీరకాయోపమముగను॥ 37
వె॥ తానిషాలనాడు దాచినయాజ్యంబు।
హస్తులు తినఁబియ్యమన్నముప్ప।
కారమేదిలేనికూరకేనతుత్ర।
మంద్రువంటలమ్మలక్కలచట॥ 38
సీ॥ రంకులాడేనియు సుంకంబుచెల్లింపఁ,
గొనిపిడికంటలఁ గొట్టువారు।
వేదాంతులమటంచు విధవలకుమునుంగు,
వేసియురోజముల్ వెతకువారు।
ఇలనుస్వహస్తపాకులమంచుపిండివం,
టలపట్లనియమంబుతోలఁగువారు।
చనుపురాకున్ననుశాస్త్రిభిదానముల్,
మాత్రంబువిడువకమనెడువారు।
గీ. ప్రేమలనున్నపొగడికయుమోముఁద్రిప్పఁ
గాంచియే మొకల్పించినిందించువారు।

నోటితోడ మాట్లాడుచు నొసలతోడ।
వెక్కిరించువారెన్న నవ్వీటిజనులు। 39

సీ. దారమీఁద నుదప్పిదము మోపి విడనాడి,
వలపుసానుల యిండ్ల మెలఁగువారు।
కాశి కేగెద మంచు గాసుల నార్జించి,
రోపడంతుల కిచ్చి మ్రొక్కువారు।
సొగసుగా నలరారు సుదతి పోవుచునుండ,
తప్పవేయక చూచు గొప్పవారు।
ఆలిచెప్పిన కొండెమాలించి కోపాన
మాతృదేవిని గొట్టి మనెడువారు।
పూర్వులార్జించి పెట్టిన భూములన్ని।
వ్యసనములకు సమర్పించి వరలువారు।
కలరు కోటానకోటులు కలిపురుషుని।
యంశలను గాని వచ్చిరో యనఁగ నచట॥ 40

సీ. కల్లు ద్రావిననాడు కంపుగొట్టు వటంచు,
నుల్లిపాయలఁ దినుచుండువారు।
పరధనం బెత్తుట పాడిగాదని పెంకు,
టిండ్లకు నిప్పంటించువారు।
అన్యులమది నెవ్వనాడిన కీడని,
తొడరి కుత్తుకలను ద్రుంచువారు।
జారత్వ మెన్నఁడు సల్పరాదని వావి,
తప్పి కాంతల బల్మిఁ దవులువారు।

గీ. లేనిపోని ప్రలాపముల్ మానవలయు।
నంచుఁ గడు కూటసాక్ష్యంబు లాడువారు।
నిందజేని నొక్కి చెప్పంగ నందునుండు।
పండితంమన్యులకె గాక పరులకగునె॥ 41

ఉ॥ క్రూరికులుల బ్ధవర్ణగణఘోరులు దుర్గమకాననాద్రిసం
చారులు కల్మషాన్వితవిచారులు సత్కులపాళికాళిసం।
హారులు హేయకుప్రథవిహారులు బాలిశమత్తకాముకా।
ధారులు రోహిణీట్చరవిదారులు చోరులు పౌరులారయన్॥ 42

ఉ॥ అందరు ధూర్తవర్తనులె యందరు దుఃఖనిమగ్నచిత్తులే।
యందరు సౌఖ్యనాశనులె యందఱు స్త్రీద్రవిణాభిలాషులే।
యందఱు ప్రాణిహింసకులె యందరు దుష్టగణోపకారులే।
యందఱు జారచోరులెను నందఱు పౌరులు కాలచేరులే॥ 43

ఉ॥ మేము ధనాగ్రగణ్యులము మేము సదన్వయజాతసంచితో।
ద్భవయశఃప్రపూర్ణులము మేము గజద్విడహీనశౌర్యుల।
శ్రీమహితోత్తమాంశులము మేము సమస్తకళావిచక్షణో।
ద్దాములమందు కల్పలెక దామరహంక్రియ నొందిసిక్కుటల్॥ 44

చ. గురువుల పాదరక్షలను గూలఁగఁ గొట్టని వాఁడు నాపురిఁ।
బలుకు గీడు చేసెడు స్వభావము మానిన వాఁడు నెవ్వఁడో।
దరభరణంబు దక్క పెరదారినిఁ బోవని వాఁడు కోటికిన్।
క్కరుఁడును గాన రాఁడు కలకాలము దేపని గాఁగఁ గాంచినన్॥ 45

ఉ. క్రూరులు జారులందలఁ బఘోరులు చోరులు వారలై సనె।
వ్వారికి నొక్కయక్కరపు వాసన లేదొక వేళనుండినన్।

భారముఁ బ్రోయుగాఁ డిదలభంగి జరింపుచు దామ్రమచారకముల్।
తీసునఁ బౌరషంబడరఁ దెంపున యుద్ధ మొనర్తు రొండొరుల్॥ 46

సీ॥ వ్యాజ్యమాడిన వాఁ డువనటగుందఁగ వచ్చి,
మునిమోప్రిలఁ జక్కఁ రదినెడు వారు।
కుత్తుకచ్చిన వాఁడు గోల పెట్టుచు నుండ,
చివ్వన వకవక నవ్వు వారు।
గీము గాలిన వాఁడు ఖేద మొందుచు నుండ,
పొంచి పాత్రుల సంగ్రహించు వారు।
పనియున్న వేళ బాబని వేడియూవెన్క,
విధ వాయుటంచును బిలుచు వారు।
గీ॥ అందివచ్చిన సిగయును సందకున్న।
గొంకులేక కాళ్ళు బట్టుకొనెడు వారు।
కరము పలుగాకి ముండలసరస చేరి।
స్వాతిశయమ్మునే చెప్పు వారచటి జనులు॥ 47

సీ॥ కొడుకు పెండ్లిని జేసికొనుచుఁ బూజింపక,
పీఁగమ్మకును వెలి వేసినాఁడ।
వేటకేగుచునుండ విధి కొన్నరైన,
తంబులకాయినిఁ దన్నినాఁడ।
నాకోర్కి దీర్పని కాక చేబోగము,
కమలాక్షి గేహంబుఁ గాల్చినాఁడ।
నేమాయియని పిల్వకోమటిలక్ష్మాయి,
నీడ్చి చెంపలను వాయించినాఁడ॥

గీ॥ మొన్న తీండ్రిలకుం జని ముసలి సోమి।
దమ్ము హారలఁ బెక్కుంద్రఁ దాకినాఁడ।
ననుచుఁ బ్రతిబాడబుఁడు భూవుదర్యకులుఁడు।
పాదజుఁడు పుల్కసుఁడు పగ్గవల్కచంద్రు॥ 48

సీ॥ ఫీజు తేదను మాట వెత్తియొక్కటి గాని,
ప్లీడర్లు వారికి జోడుగారు।
జీతంబు లేదను జిన్నిమాటయె గాని,
జడ్జీలు వారికి సములుగారు।
అధికార మొక్కటి యబ్బదుగాని మే,
జస్ట్రీట్లు వారికిసాటిగారు।
రాజ్యమే చందాన పూజ్య మొక్కటిగాని,
భూపతుల్ వారికిఁ బురుడుగారు।
గీ॥ కాళయుక్తిగ వాదముల్ నడఁగునపుడు।
పరుల కెంతే నితీర్పులు పలుకునపుడు।
సుందరుల మీఁద తమశక్తిఁ జూపునపుడు।
సొంతతిన్నపై రీవిఁ గూర్చుండునపుడు॥ 49

సీ. పతియింటిలోపల పాదంబు పెట్టంగ
గాంచితిట్లకుపక్రమించు వారు।
కలనకు హేతువై గవ్వలై సను దాని,
పొల్లు పల్కుల ప్రొద్దుపుచ్చు వారు।
పేసులదిగనాడి పిల్లిపై యెలుకపై,
బెట్టియవ్యలఁ జావతిట్టు వారు।

నగలు లేవనుచుట్టిముగని పైకిసుక చే,
కూర్మిబిడ్డలఁ బట్టిగొట్టువారు।
గీ॥ ఒకరిమాటల నొకరితో నొనరఁజెప్పి।
వీరివారికి జగడాలు పెట్టువారు।
పరులమర్యాదతలఁ బకపాపియొద్ద।
తమప్రతాపమాడెదు వారు తరుణులచట॥ 50
గీ॥ వరుస చెంబుతప్పెలలను బగులవేసి।
బిచ్చగాండ్రను వదితిట్టి బిడ్డలఁ గడు।
గొట్టిననటిచటి స్త్రీలకుఁ గోపమార।
డావగింజంత యేనియు నధివవించె॥ 51
చ॥ వరలెడువాఁడు గ్రామమున వన్నెకు నెక్కఁగలాఁడు తల్పగన్।
బరవము వాఁడు చావఁగను వ్యాళిము కైవడి వానికాంతయు।
ద్ధరమను బెక్కువర్షములు తాపతిజీవముఁ గొంచు నిట్టులం।
గరము విభూతినొందెననఁ గద్పులు కంచెలఁ బాఱవైచుచున్॥
క॥ అపత్తనంబు సందగు।
పాపంబుల వారియఁ జిత్రుబదులు గఁజిత్రిం।
బాపంబు విచారింపఁగ।
శ్రీపతి పంచేయము తమ్య స్వెమలధికారిన్॥ 53
వ॥ అప్పురంబున స్వర్ణలవణచ్ఛత్ర వస్త్రశస్త్రిక రుద్రాక్షపాద రక్షాద్యఖిల వస్తుస్తోమ స్తేయ క్రియా చాతుర్యాసాది తాం హ్వానసమాజ్ఞానోనామేయా నంతాశాంతా కాంతా త్యం తవర్ణనీయ ధ్వాంత పరిభావితకజ్జలఖంజన కాళిందీకృష్ణ సా

రత మాలహాలా హాలకాలమార్జాల బలాహకద్రోణ కాక ప్రకర ప్రకాశుండును, ఆచ్ఛాదన విహారసమయాభీల కర వాలవిదార్యమాణ బస్తోరభ్రనైచికీ శశకీ శశశాదనసారంగ వృషభమకస్సృగాలబిడాల విట్చరేట్చర క్రకరప్రకరవ ఘూర్జని తలోహితబిందుసందోహ సంపాన మత్తకాక గృధ్రకోలాహ లబధరీకృత దిఙ్మండ లుండును, ప్రేష్యతర్జన గర్జన భర్జనస ముజ్జితా సంతాతురధావన్నిఖిలాశా సమాగత వనీపకస మూహుండును, ఆసేతుహిమాచల మధ్యాఖండ భూమండ లస్థదివ్యభవ్య పుణ్యక్షేత్ర యాత్రాయాత సద్బాడబక్షేదా రకాదంబినీ ఝంఝానిలుండును, హితామాత్య పురోహిత దర్శకసేవక ఛారిక నైష్కాంతర్వంశిక శుక మనోరథవల్లీ కిరణపూరణీ ధరణీరుహుండును, పిశునదుర్జన ఘాతుకవంచ కప్రేరితయథాజాత మితంపచమలిమ్లుచరక్షణదీక్షాబద్ధకం కణుండును, విప్రకృతసుచరిత్రా నికర మనోవ్యథమాత్ర దైనందిన క్షీణాయుర్ధన సంపద్విశేష చలితస్వాంతుండును, క్షుద్రవనితాక్షీణ వికటకటాక్షవీక్షణా కనిజత శరీరమహీధ రుండును, తిరస్కారకుపితసకలసుకవినికరభీషణపరుషభాషావి శేషకప్రుండును నీచానర్థోన్మత్తప్రలాపకలాప నిష్ఫలీకృతస ర్వకాలసర్వావస్థుండును నగుదుర్మార్గుండను పేదుర్గుణంబుల
న్నియుమూర్తిభవించెనోయనవెలయుచుండు॥ 54
సీ. అఖిలదుర్గుణములకందివేసినచేయి,
యంహములకేవహాలమైనదుంప।

పరులనుబీడించుపనికిఁ బెట్టినపేరు,
దొంగతనమునకుఁ దొల్లివేల్పు।
పెంకుటిండ్లకునగ్గిపేర్చడమున మేటి,
బఁడబ్రాతులను బేర్వడినపెద్ద।
విబుధులపాలిట వెలసినరాకాసి,
పెండిండ్లు పడగొట్టుపీడవిధవ।

గీ. పుట్టనట్టిబిడ్డకుఁ బేరుపెట్టినవాఁడు।
తిన్నయింటికి వాసాల నెన్నువాఁడు।
జుట్టుజట్లకు ముడిపెట్టఁజూచువాఁడు।
కాఁడె దుర్మార్గనాముఁడు క్ష్మాతలమున॥ 55

ఉ॥ జారులలోపలన్ ఘనుఁడసత్యపువాదులలోనఁ బెద్దవల్।
చోరులకెల్ల మేటి పటుజూదరగాండ్రకు నెల్లసద్గురుం।
డారయ హంతకావళికి నాద్యుఁడు దుష్టులలోనరాజు దు।
ష్కారులలోనఁ బేరుగలకూళ యతండు దలంపవల్లుడే॥ 56

ఉ॥ మెండుగ పారులం గెడపి మేదిని సత్యము రూపుమాపి పె।
న్గొండల డాగి పాంధులను గొట్టి గృహంబుల నెల్ల నగ్గికిం।
బండువు సేసి రుష్టుల సెబాసని మెచ్చి ఘనంపుఁ జూడ్కులన్।
మిండల రండలన్ గని యుపేక్షవహించె నతండు నీచుఁడే॥ 57

ఉ॥ గొట్టును దల్లిదండ్రులను గొంకక యిచ్చను కింతయేనియుం।
బెట్టును బీదసాదలను బేర్మి ముడీవీడుచు ముప్పతిప్పలం।
దిట్టును దండిపండితుల దిక్కుమొగంబయి పెద్దపెట్టుగా।
మొట్టును సేవకాజనము మోదము దక్కుచు ఖేద మొందఁగన్॥

ఉ॥ ఎప్పుడు జీవహింసలకు నేగును దారుణశ్రావకర్తుఁడై।
ముప్పు ఘటింపఁ జేయు జనువస్తాలల దాగిన వారి నేనియుం।
దప్పులు లేకపోయిన నుదప్పులు మోపుచుఁ బుణ్యకాంతలన్।
గొప్పలువట్టి యీడ్చుకడుకోపి యతండు ధరాతలంబునన్॥ 59

గీ॥ చూడవచ్చినచుట్టాలనాడు వారి।
నింటనుంచి రేయిని నుడలెల్ల తడవి।
చంచి పుస్తెపూసలఁ ద్రెంచి సురను నమ్ము।
వాండ్రకిడుఁ బాకలకు గొట్టివాఁడు మిపుల॥ 60

గీ॥ అన్నమో రామచంద్రయటంచుఁ దిరుగు।
వారి చేఁబన్నులను గొంచుఁ బైకమెల్ల।
యిచ్చకముఁ జెప్పు ధనికునికిచ్చివేయు।
కాకిఁ గొట్టి గ్రద్దకు వేయు కిరణి ధరణి॥ 61

గీ॥ తెలివిగలవారి త్రైరె నదిగువనుండ।
నున్న తాసనమున కెక్కు నోటలేక।
మత్తనాగపంచాస్యముల్ మహినిఁ దిరుగ।
చెట్టుకొనకొమ్మలకుఁ గోతి చేరునట్లు॥ 62

క॥ పనిలేకపోయిన నుదాఁ।
బనికల్పించుకొనిపోవుఁ బ్రతిగృహమునకుం।
గన మొకుగుడులు నుజీలుబుఁ
జన వేపని లేక పెక్కు సదనంబులకున్॥ 63

గీ॥ పుడమివారకాంతలుసొమ్ముపుచ్చుకొనుచు।
నియ్యలేదనివానినినేడిపింప।
వాఁడుసంసారసతులకుఁబైసయేని।
నియ్యకనెయిచ్చితినటంచునేడిపించు॥ 64

సీ॥ తనుదానుస్తుతియించుకొనుచుండునెవఁడన్న,
జుట్టనవ్రేలేనితట్టుదిరుగు।
బీదసాదలఁగాంచిపీడించునెవఁడన్న,
దృగ్యుగంబెవ్వానిదిక్కుగనును।
వనితలకడకల్లలనుబ్రేలునెవఁడన్న,
నలజిహ్వయెవ్వనియాఖ్యనెత్తు।
జూదానఁబేరుసంపాదించెనెవఁడన్న,
వక్త్రాబ్జమెవ్వానివైపుమరలు।

గీ॥ నెల్లదుర్గుణంబులకుఁబుట్టిల్లెవండ।
టన్నదెందమెవ్వానినేయెన్నఁబోవు।
నట్టిదుర్మార్గనాముఁడీయవనిలోన।
నరుఁడుమాత్రుఁడేతలఁపవానరుఁడుగాని॥ 65

సీ॥ పుట్టెడుకల్లునీపొట్టఁబెట్టితినంచు,
బట్టనెత్తినొకతెమొట్టుచుండ।
బట్టినిఁబట్టిచంపఁగనెట్టిరోగంబు,
పుట్టెనీకనియొకర్తుతిట్టుచుండఁ।

గట్టబట్టలులేనిపట్టులనేముండుఁ,
బట్టవంచొక్కతెనెట్టుచుండఁ।
జుట్టనిప్పిచ్చుటఁబుట్టఁబోదనియొప్పుఁ,
గట్టచేనొకలేమకొట్టుచుండ।

గీ॥ వాఁడునిశవేళలనుదొంగవానిబోలెఁ।
గడుపికారులునేరియుచుఁగాంతలలుక।
మొకముపైఁజల్లుపేడనీళ్ళకలరితన।
యట్టివారేరుతేరంచుమట్టిపడును॥ 66

సీ॥ మాయప్పదెమ్మునీమచ్చమాయనటంచు,
నిరతంబుఁడిట్టనినీచుఁడొకఁడు।
మాయసుకుదవిలిమడిసిపోమువటంచు,
దుర్మైత్రిపోయనిధూర్తుఁడొకఁడు।
భార్యకునాకెడబాపితినీవింక,
మనుదువేయనట్టిమనుజుఁడొకఁడు।
నీవుగాల్చినఱొండ్లునెగడలేదింతకు,
సరిలెమ్మనినయట్టిజనుఁడొకండు।

గీ॥ లేదువానిఁజూచినవేళవీడునందు
జననకాలమెట్టిదోగానిగనఁగరాదు।
ధరణిపతులైనమర్యాదఁదప్పినయెడ।
గుడ్డిగవ్వకుఁగొఱగానికోణియుందు॥ 67

గీ॥ భువిని నాఘోరితోత్తంసుఁ డెవఁడటంచు।
నలువ యడుగ వానిఁ జూపినాటనుండి
తర్జనీకరశాఖపూతంబుగాక।
పరగలేకున్న నది సేయుఁ బాప మేమి॥ 68

గీ॥ ఉగ్గుపాలతో నీగొనాలుదయమువ్యో।
మొండిదొడ్డిఁ గోజిల్లేళ్ళు మొలచుమాడ్కి।
ప్రతిదినంబున వింతగఁ బ్రబలసాగె।
బొమ్మజెముడులు నానాటఁ బొల్చుపగిది॥ 69

క॥ ఇమ్మహిదుర్మార్గుఁ గుణచ।
యమ్ములఁగొని కొట్టితిట్టి యవ్వలఁ బరిచినన్।
హుమ్మని తవతల యెత్తును।
బొమ్మజెముడులు తెగనరకఁ బొల్చక యున్నే॥ 70

ఉ॥ ఎప్పుడు వచ్చునో యిటకు నెప్పుడు గీములమంట పెట్టునో।
యెప్పుడు గొట్టునో మసల నెప్పుడు వృద్ధులఁ బట్టిచంపునో।
యెప్పుడు చెండునో శిశుల నెప్పుడు గొడ్డులఁ జావమోదునో
యిప్పురినుండ లేమనుచు నేడ్చెద రెంతయు వానిబాధలన్॥ 71

గీ॥ శబరిఁ దిలకించు పక్షులచయము పోలె।
బిల్లిఁ బరికించు నాఖులపిండు మాడ్కి।
విషధరముఁ జూచు మండూకవిసరమట్లు।
కలవరించు దుర్మార్గునిఁ గాంచు జనము॥ 72

వ॥ ఇత్తెఱంగున ప్రజలు వెఱపునొంద నిఖిలదుర్గుణంబులు నిత
ని కైకాంబోలు పుట్టినవి యాశ్చర్యమొంద ధూమకేతువు
పొడమిన చందంబున రాజ్యంబు పూజ్యంబుగఁ బరిపాలింపు
చుండెనత్తరి నతనిసన్నిధానంబునకు గోభక్షకుని సమక్షంబు
నకు నరభక్షకుఁడు వోలె ముష్టిఘాతమాత్ర మరణిత నానా
వృషజాతుండును, దండప్రహార పీడిత నిఖిల పుణ్యక్షేత్ర
యాత్రికలిత ధరణీబృందారకబృందుండును, నిజక్రో
ధానల హావిర్భాగ ఘటిత సజ్జనప్రాణివిసరుండును, శశ్వద్దహ
నిత గృహారామనిచయుండును, స్వమాతృకామవిచ్ఛేదకుండు
ను, తిష్ఠన్మాత్రుండును నగు దుర్బోధయను విప్రుండరుదెంచి॥

మ॥ కనియెన్ లోహితనేత్రు సుష్కృతమనఃకంజాతసన్మిత్రుఁగ।
ర్ధసంఘస్తుతిపాత్రు హవ్యహవ్యయుపహారాత్మకగోద్భాతిస।
జ్జంభానృగ్భడబాగ్నిహోత్రుఁ బటుదుశ్చారిత్రు నావిద్ధవా।
మానగాత్రుం దనమౌళిఘోరతరదుర్మార్గాభిధాపాత్రునిన్॥

చ॥ హరిగుణశీలుఁ గ్రూరిరవికరావనలోలుని శేషపూజ్యశే।
ఖరగణకాలు ఘోరతరకాననఖేలు మృషాలవాలు సం।
పరిచితక్రమజాలు గురుభావితపాపజనానుకూలు న।
బ్బురముగ నాప్రసు పాలుఁ గని పొంగునఁ బొంగెను నింగి యుంటగన్

సీ॥ క్షణములో మరునిభస్మము చేసినహరుని,
ఫాలనేత్రంబుగా పాడుగాత।

కనకకశిపుఁ జీల్చి కడు నుగ్రమయి యుండు,
నరహరిరూపు నిన్నరయుఁగాత।
సురలెల్ల దెసలకుఁ బరువెత్తఁ జేసిన।
హాలాహలంబు నిన్నేలుఁగాత।
మహిషాసురుని జంపి బహుభీకరంబయిన।
శాంకరి తేజంబు సాఁకుఁగాత।

గీ॥ మానుచుఁ గోట్రలకడఁ గొల్లయట్టులరచి
మొగపుఁదుంపరల్ వర్షంబు వోల్కఁ బడఁగ।
బుడమి నాశీర్వదించి దుర్బోధి మొగము।
చేటగా నొప్పదుర్మార్గు చెంతఁ బిలిచె॥ 76

క॥ వచ్చిన భూసురఁ గనుఁగొని।
ముచ్చటను మార్గుఁడపుడు మ్రొక్కులఁ బదివేల్।
చెచ్చెర విడి విప్రాగ్రణి।
యెచ్చోటను బాసి వచ్చితి విచ్చటికిన్॥ 77

గీ॥ కోటివరహాలనీయ దుర్గుణధురీణ।
నిన్నుఁ బోలెడు శుంఠ నా నిలయమునకు
వచ్చునే నేఁడు మంగళవార్తమునుఁగ।
నాకుఁగాక న్యులకుఁ బీలె లోకమందు॥ 78

క॥ మీమాటలు శూలంబులు।
మీ మెట్టిన యెడ శ్మశాన వృద్ధిని మీయం।

ఘూర్ణములతో యములుకిటి।
స్తోమఁడితకర్ధంబులు శుంఠాధ్యక్షా॥ 79

శా॥ ఏయే వేశ్యగణంబు నారసితి రేయే శిష్టులం దిట్టినా।
రేయే కొంపలయందుఁ జిచ్చిడితి రేయే చెర్వులం బూడ్చినా।
రేయే దారులకంపఁ గొట్టితిరి, మేయే తోటలం బీకినా।
రాయా దుష్టవిదుష్టచేష్టలను భ్రష్టా నాకుఁ జెప్పంగదే॥ 80

వ॥ అని యిట్లు దుర్మార్గుండు విన్నవింప దుర్బోధితల నాడించి
తనవ్రతావంబు నిట్లని చెప్పందొడంగె॥ 81

సీ. బీదసాదల గాంచి వెలిమీక నివచించి,
లంచపుసొమ్ము గ్రహించినాఁడ।
ముందు నాకన్న తాంబూలంబుఁ గైకొన్న,
విప్రు చేతులఁ బట్టి విరచినాఁడ।
బాలరండల గర్భపాతనంబును జేసి,
వారిభూములఁ గొంచు బ్రబలినాఁడ।
పీటలపైనున్న పెండ్లిండ్లు వడగొట్టి,
పూర్ణప్రతిష్టలఁ బొందినాఁడ।

గీ. కడలి మొలనూలుగా నున్న క్ష్మాతలంబు।
నందు బూతులలోఁ బేరు జెందినాఁడ।
తలలు మార్చుటలో నన్ను దాటువార।
లెంచ లేరని బిరుదము నొందినాఁడ॥ 82

సీ॥ కరకరమనునట్టిగారెతేనూరైన,
ఘనమొప్పఁజీఁకికిఁగోఁదినఁగనేర్తు।
శాస్త్రార్థముమీద శాస్త్రార్థంబును,
జెలఁగియొక్కటినాఁజేయనేర్తు।
మాటిమాటికినిసంభావనల్ గొంటకుఁ,
గోటగోడలలీలదాటనేర్తు।
చెప్పినమాటను జెప్పకమూనాళ్ళ,
బద్ధంపుసాక్ష్యంబుపలుకనేర్తు।
గీ. కొంచెమూపిరియుండలేదంచుఁబలికి।
పీనుఁగులఁబీనుఁగులమంటఁబెట్టనేర్తు।
విధవలకుఁదియ్యమాటలుకథలుసెప్పి।
కరముఁబుజ్జగిన్న గఁగొరగంగినేర్తు॥ 83
సీ॥ ముసలిముండలమీఁదదెసలఁజూపుటయున్న,
నల్లేరుపైబండినడకగాదె।
తనుపడతిరిపెగాండ్రనుదిట్టుటయటన్న,
నంబికొండయదండనంబుగాదె।
తప్పుసాక్ష్యముపల్కిధనములాగుటయన్న,
షడ్రసోపేతభోజనముగాదె।
తడివస్త్రములతోడమెడలఁగోయుటయన్న,
జననముతోజనించినదిగాదె॥

గీ॥ ముక్కుపచ్చలారనిముద్దుపుత్త్రికలను।
వరుసవిక్రయించుటయన్న వ్రతముగాదె।
కుట్రమాటకుఁజెవికోసికొనుటయన్న।
నిక్కమైనపూర్వాచారఫక్కిగాదె॥ 84
సీ॥ కమలాక్షికూతురికన్నెరికంబుకై,
తిమ్మాజిరావునుదెచ్చుటందు।
రాజగోపాలుసర్వస్వంబుదొమ్మరి,
నాంచారిదేవికిప్పించుటందు।
పురుషోత్తరావాలిపుస్తెసైతముద్రెంపి,
యింటిలోపలినుండియీడ్చుటందు।
చీకటితప్పుఁజేసినవాజపేయుల,
తిమ్మినిండగుకడ్పుదింపుటందు॥
గీ॥ నాదురాయభారమునేర్పునాదుపూర్ణ।
మైనవ్యవహారచాకచక్యంబునాదు।
బాహుదండబలమునాదుపరమగుహ్య।
మైనమంత్రసానితెలివిగానవడదె॥ 85
వ॥ ఇట్లు తనప్రతాపంబును బల్కి బాలకా నీశ్రేయోభిలాషిని గాన నీకుంగొన్నిధర్మంబుల మర్మంబులుపదేశించెద సమాహిత చిత్తుండవై వినుమనియిట్లనియె॥
సీ॥ నూనూగుమీసాలుతానివానికైనఁ,
గామశాస్త్రంబునుగఱపుచుండ్రు।

పైకంబుపోయినప్రాణంబుపోనను,
వానిలోభత్వంబుఁబాపు చంద్రు।
సకలమాకర్షించిసన్న్యాసమిప్పించి,
పత్యవిరాగులసలుపు చంద్రు।
పలుపన్నెలుంగలవ్యాధులనంటించి,
పరలోకమునకఁ బైపంపు చంద్రు॥

గీ॥ రవనిహారకాంతలుగాననట్టి వారి।
కెపుడుపాదములఁ బిసుకుచు నెలమిదట్టి।
ములనుమోయుచుభక్తిసేవలఁ సలుపుచు।
కాలమునుబుచ్చుచుండుమాకుఁగాళమిన్న॥ 87

ఉ॥ క్రొంపలుగాల్చుమీవిబుధకోటులదిట్టుచుబిట్టుమొట్టుమీ।
చెంపలు వేయుమీపితను జెంతలబోగము వారినుంచుమీ।
పెంపువహింపుమీప్రజలబిడ్డలగొడ్డులజావమోదుమీ।
కంపలుదార్లకడ్డముగగట్టుచుమర్త్యులదోచుకోజుమీ॥ 88

మ॥ పరదారాగమనంబుకోరిసతులంపల్మారువీక్షింపుమా।
పరవాసంబును జేరిసాదముబలే బాగంచుభక్షింపుమా।
పశుతేరైనజనంగజూచిముదమొప్పన్ దారిశిక్షింపుమా।
పరసౌఖ్యంబులభించుదీనివలనన్ భావింపమర్మార్గుడా॥ 89

శా॥ దారన్నెత్తినిబెట్టుకొంచుజననిందార్కొంచుదూషింపుమీ।
సారాచారులదిట్టుదుర్వ్యాతపరులంజక్కంగభూషింపుమీ।

వీసున్వారనబోకకుత్సితతతిన్వీక్షించిపోషింపుమీ।
దూరంబై చనుమీఫలంపుపనికిన్ దుర్మార్గచూడామణీ॥ 90

మ॥ కనుమీరూకలొసంగివారసతులన్గారాముచేనిచ్చలున్।
వినుమీసజ్జనదూషణంబుశ్రుతికిన్ విందొప్పనేప్రొద్దువన్।
జనుమీకూడునునీళ్ళు లేకజనులంజక్కాడగాలెస్సగన్।
మనుమీనావచనంబుమీదగలుగున్ మర్యాదమర్మార్గుడా॥

క॥ పండితమండలిమెండుగ।
భండనమునబాధపెట్టి వారిగృహములు।
ద్దండతమెరయఁగశిఖికిం।
బండువుసేసికడుపుబ్బపకపకనగుమా॥ 92

క॥ ఈవుగుడుపనివాదార్ధము।
నీవసుధాస్థలిమరొక్కకేరైనగనం।
బోవంగనడ్డుపడుపుము।
సూశృపమునుగడ్డియందుశునకముపగిదిన్॥ 93

గీ॥ నీకుదుర్మార్గనామంబునిజమటంచు।
ప్రజలుఁగుంపులుగూడుచుబలుకునటుల।
పలువిధములనేబోధించుపనులయందు
పట్టుబూనుమీనీపాడెకట్టువాక॥ 94

ఆ॥ ఎక్కువగనుజెప్పనేలబల్కెదవిను।
మొక్కమాటలోననోరిశిష్య।

మంచిచెడ్డ చెడ్డమంచిగా జేసిన
నిన్ను లింద్రిదలనుదన్నె నంద్రు॥ 95

ఉ॥ ఎచ్చటకేగనన్ని సుఖలేంద్రఖరావరకు త్రిశోత్తమా।
క్రుమ్మిచ్చిలియాంకతాందారమూర్ఖకదుర్జనచక్రవర్తినీ।
చచ్చుటయెన్నడో గదరచక్కని నీతులమాలుకన్నులిం।
పెచ్చగజాతుమాయనుచు నెల్లరుదీవనసేయునెంతునిం 96

వ॥ ఇట్లు దుర్మార్గుండు పలుతెరంగుల నుపదేశించి స్వస్థానంబునకుం
జనియె నంత॥ 97

గీ॥ హంతకులకు నెన్నగవిమబ్బినట్లు।
దొంగలకుజీకువాలులు దొరకినట్లు।
కోతులకు మద్యపానంబు గూడినట్లు।
పుడమిదుర్మార్గునకు గురుబోధమబ్బె॥ 98

గీ॥ తొల్లికన్న వేయిమడుగులల్లరిగను।
వాడురాజ్యంబు సేయంగ ప్రజలుతద్గు।
ణములబొందిరిమందుకైన సుకమూన్య।
డెంము లేడుదీనవలకు సందియంబు॥ 99

క॥ ఏజాడ రేడు నడచును।
యాజాడనె లోకముండునారయగ యధా।
రాజాతథా ప్రజాయను।
భూజనవాదంబు పొల్లుపోవునె యధిపా॥ 100

వ॥ అత్తరి॥ 101

చ॥ తనభువిజాదగాంద్రకును దంభులకిత్తురటంచు లచ్చియుం।
దనుహృదయంబులో నెపుడు దాచుచునుండురటంచు వాణియుం
దనుపనిలేని కార్యముల ధారనుబోయుదురంచు శక్తియుం।
గినియుచు భక్తులన్వదలి ఖేదములన్వనభూమి కేగగాన్॥ 102

గీ॥ కమలములు లేని సారసాకరము వ్రాలె।
జీవనము లేని సొంపితస్వినీవిధాన।
తమపడంతులు లేకున్న తమగృహంబు।
లున్న కన్నారగాంచినిట్టూర్పులెగయ॥ 103

గీ॥ శక్తి శక్తియంచు చంద్రచూడామణి।
లచ్చి లచ్చియంచు లచ్చిమగడు।
వాణి వాణియంచు వనజాసనుండును।
వగల తెగలమిగుల పొగలిరపుడు॥ 104

గీ॥ పడతిలేనియట్టి పండువు దండువు।
చానలేనియట్టి శయ్య కొయ్య।
పొలతిలేనియట్టి భోగంబు రోగంబు।
భామలేనియట్టి గేము పాము॥ 105

క॥ అని పెక్కు తెరంగుల నా।
వనజాసనవాసుదేవభర్గులు చింతా।
వనధిమునిగి కొంతదడువు।
మనమునదలపోసి గహనమార్గముల రయిన్॥ 106

క॥ ఒక్కరుపోయినజాడను।
రొక్కరెఱుంగకచనజననువిడానన్నుం।
చిక్కనరించిచనదగునె।
యక్కటరావేయనియెడియార్తస్వరమున్॥ 107

క॥ వినినలువనాపగిదియీ।
జనుడెవడోకాంతకొఱకునంతాపమునన్।
వనములదిరిగెడుచూచెద।
ననిదవ్వులకేగియిట్టులనియెంబ్రీతిన్॥ 108

ఆ॥ అయ్యవిూరలెవ్వరడవిలోజరియింప।
నేలనన్నుబోలిజాలినొంది।
యనినతనకుమాఱుడనియెంచివెన్నుండు।
గోలబెట్టనేలకొడుకుగుజ్జ॥ 109

ఆ॥ నాదుసుందరాంగినీదుప్రేముడితల్లి।
కడలిచూలినన్నుకడకుద్రోచి।
యిచ్చవచ్చినట్టులేగెదానెచటికో।
గానవడతికొఱకుకదలినాడ॥ 110

వ॥ అనినబ్రహ్మయిట్లనియె॥ 111

గీ॥ వడితికై చింతనొందునిర్భాగ్యశ్రుతికి।
తల్లివార్తలువినబడితెగనిపెతల।
పాలొనర్చెసాగరమిూదువానివీచి।
కలరుదెంచిముంచువగిదికట్టకట్ట॥ 112

వ॥ ఇట్లు పరమేష్టి పెద్దయుం బొద్దునేల్చంబడి చింతిలుచుండ చే
తులులేపనెత్తి బాలా యేలాయాలీలగోలబెట్టెదవు చీకటు
లుపోయి వెన్నెలలుకాకయుండునే మాన మిత్రవుత్రముకలిసి
లక్ష్మీసరస్వతుల నారయుదమురమ్మని వెన్నుండునుతునితో
డ పయనంబై యీశాన్యాభిముఖంబుగా జనునెడ॥ 113

గీ॥ అమలగుణశీలభక్తదయాలవాల।
మహితరిపుజాలమధుకరమంజువాల।
యేలయీలీలవలిమలబాలకాదు।
కరుణయనిచింతిలుశివుండుగానవయ్యె॥ 114

క॥ అత్తరిఁజిత్తజజనకుడు।
చిత్తజవైరినిగనుగొనిక్షేమముబావా।
తత్తడిలేకనెవచ్చితి।
విత్తెరగునహేతువేమియేర్పడచెపుమా॥ 115

క॥ అనవినిపురారిహరినిం।
గనినీసైదోడుజాడగానకయిట్లే।
వనభూములకేతెంచితి।
జననాంతరకర్మమిట్లుసల్పెనుబావా॥ 116

గీ॥ ముద్దుగుమ్మలేనవ్వులమోముజాడ।
కున్ననీమేనుపైయాసనున్నసువ్వే।
కూడునీళ్ళునులేకనేచేడెనమకి।
దవులువ్యసనంబుచేపొందుతనుడనైతి॥ 117

వ॥ అనినమువారి యిట్లనియె॥ 118

గీ॥ అయ్యమేమునుభామలసరయవచ్చి।
నారమీకానగానము వారినెందు।
మూడుపంక్తులలిపియుండెమువ్వురకును।
నొక్కచందానలేలేండుపెక్కులేల॥ 119

క॥ అనివారిహారునిక్కైతము।
తనవెంటనిడుకొనియేగదారుణముగు కా,
వనసీమలకుంగాంతా।
గనకంబులపైనెవరికిగలుగవువలపుల్॥ 120

వ॥ ఇట్లుఁజనిచనివారు॥ 121

ఉ॥ చంకనుదుడ్డుకఱ్ఱనుభుజంబుననల్లనిపెద్దకంబళిన్।
పొంకముమీరనెత్తిపయిముంతనుబెట్టిధరించిజొంపమున్।
చింకిరిచెప్పలందొడిగిచెప్పకనేతనగొల్లజాతిని।
శ్శంకముగాఁబ్రకాశమునునల్పెడిగొల్లనిగాంచిరొక్కచోన్॥

క॥ కనివానిపజ్జకుంజని।
వనమునసెందైనగంపెవనితాత్రితయం।
బునునావుడుగొల్లపలికె।
వనితలగినితలనుగానపలుకకుడింకన్॥ 123

క॥ అల్లదెబాగుగచూడుడు।
నల్లనిమానులుగనపడునాచేచాయన్।

మెల్లగనల్లనిమొఱ్ఱని।
తెల్లనిదయ్యాలుమూడుతిరుగుచునుండున్॥ 124

గీ॥ అవిగనినయంతమాగుండెలదరుచుండు।
బమ్మరాకాసులేమొమాపాలబడియె।
నీళ్ళునిప్పులేకనేపెక్కునెలలనుండి।
కాపురంబీడనేయుండెకర్మమకట॥ 125

క॥ ఆపలుకులుదాజెవినిడి,
శ్రీపతిముదమొందిధాతశితికంఠులతోన్।
వాహోవజనదికయనిస।
మీావంబునకేగిగాంచెమొలతలనచటన్॥ 126

గీ॥ తావులనుబాసికీర్తులజాలుజేసి।
యడవులనుడాసిరావంగన్యాయమొక్కొ।
చండికారమాభారతీసాధ్వులార।
పుణ్యవతులారయమరాగ్రగణ్యలార॥ 127

క॥ ఇటులంబెక్కుతెరంగుల।
కుటిలాలకలారయంచుగోలంబెట్టం।
గటగటయొకింతయుశ్రవణ।
పుటస్థలినిజేర్పరయ్యుముప్పుఁనుదతుల్॥ 128

క॥ అప్పుడుధాతసతినిముద।
మొప్పంగనిపల్కెనిద్దియూవిదలకగునే।

చప్పుడుచేయకరమ్మిక।
తప్పులగుసలువురులోనతరలకయున్న౯ 129॥

వ॥ అనిన సరస్వతి యిట్లనియె॥ 130

ఆ॥ చాలుచాలుమీవచనములురవ్వంత।
కట్టిపెట్టుడింకగుట్టుతేల।
బట్టబయలుగాదెప్రజలచిత్తంబులో।
మెలగనింకనాదుతలముకాదు॥ 131

క॥ కానభ్యసించినచదువు।
దానంబీయంగలేకతనశిష్యులకు౯।
గానన్గుహావిత్తముంచం।
దానందనకుక్షిలోనదాచునసుడోగి౯॥ 132

వ॥ అంతరమాకాంత యిట్లనియె॥ 133

గీ॥ కుత్సితతతికిదుర్జనగోత్రములకు।
ద్యూతపరులకుసన్మార్గదూరులకును।
పామ్ముటాలులకిత్తురుపుడమినన్ను।
వారిగీములవానంబుసడయలేను॥ 134

క॥ పదపడివరుగనిదుర్గా।
సుదతీమణితానుబత్కుటక్షోణీస్థలినే।
బ్రతుకంగలేనుధూర్తులు।
మదమునకుపాకార్యవర్తిమానవుడురునసు౯॥ 135

గీ॥ జగతిదుర్మార్గనాథుండుచచ్చుదాక।
యిచటనేయుందుమందురానేలవనిన్।
దేవతలుమువ్వురచ్చటపావనమగు।
తపముసేయసాగిరిముందుదారిలేమి॥ 136

వ॥ ఇత్తెరంగున కాలవశంబున హరిహరబ్రహ్మలుసైతము దు
ర్మార్గుండు విగతజీవుండయి ప్రజలుసన్మార్గవర్తనులగు పర్వం
తంబెన్నరానియుంగదల ననుభవించిరి కాదే యేనుగువేట
బడి కొట్టుకొనిపోవుచుండ నక్క పాటికేవడిగిన చందంబు
గానుండె నీమాటలు గాన నికవగపుడుగుమని యూరడిం
చునవివేకి హరిశ్చందనరేంద్రుండు తరువాతవృత్తాంతంబడిగి
న నతండిట్లనియె॥ 137

గీ॥ ధరనుదుర్మార్గునకునెప్పుడగునసంగ।
గలదుగాదిలిసంగడికాడుకుమతి।
నాగశ్వాసములనువిడిచునస్తకంబు।
చేతదనరుచుండునుదనచేతవలన॥ 138

వ॥ ఒక్కనాడు దుర్మార్గుండు తనసంగడికానితోగూడధుత్తూ
రాస్ఫోటావల్గు జాజి గన్ధిరోగ్ర గన్ధానివ్యణా శ్వదంష్ట్రానివ
హ్నిసంజ్ఞికా భృంగరాజవిషాణీ కాకాంగీ వత్సాదనీ సంస్ప
ర్శదుః స్పర్శవ్యాఘ్రపుచ్ఛవజ్రద్రుమప్రముఖ నానావిధద్రు
మ విరాజితంబును దంశమూషికా కృకలాసోర్ణనా భకర్ణజ
లూకాశూకకీటకర్కరేటు సర్పవృశ్చికగణ్డోలీ భృంగారిజ్యో

తిరింగిణ ముఖ్యజంతు సంతాన సంకులంబును నగువనంబు నకుంజని యందలితరు విశేషంబుల నెచ్చెలికి జూపుచునిట్లు లనియె॥ 139

గీ॥ ప్రసవమకరందమాణంగ భసలపజ్త్కి।
ప్రాలిమల మాలమాడుచు నేలమీద।
బడుటకతమునమ్మె దళ్ ప్రచురనీల।
దేహకాంతులదనరుట దెలియనయ్యె॥ 140

ఉ॥ దానిసుసౌరభంబు బలె దానిదళాంచితశాఖికాప్రభల్।
దానిసుమాళివృద్ధియుహ దానిమధుస్రవతత్ఫలంబులు।
దానివిశాలమూలములు ధారుణి నేలికలందు గల్గున।
ద్దానికసింత చెట్టునుఁ దాతలఁ బోయె రెచూడు నెచ్చెలీ॥ 141

గీ॥ కాలుఁ బెట్టినయంత నే తేలుకుట్టి।
నట్టిపోలిక సలుపుచు నహాహాయిచట।
నెందు జూచిన కౌతుక మొందజేయు।
స్వాదుకష్టకతరువులుఁ సంగడీడ॥ 142

గీ॥ వీకనున్మత్తతరువులయాకులెలమి।
తెచ్చిగిద్దెడు రసమును దీసిత్రావ।
తినడు ఘననామమంతసార్థకము గాక।
మనుజుఁ డున్మత్తుడై క్షణమరణమొందు॥ 143

క॥ మిక్కిలి జారత్వంబున।
లెక్కింపగ కోటగోడలీలఁ గఢాటన్।
ప్రకట్న నగాయము గాఁగను।
జక్కఁగ దానికి కసింతసహానారిఁగదా॥ 144

సీ॥ దొంగతిసమును గావింపదొంగదొంగ।
యనుచు నింటి వారెల్లఁ నరుగనబఁగను।
మనముఁ గలవారి పాలిటికల్పతరువు।
గాదె యీ బొమ్మజెముడుఁ గంటిరమతి॥ 145

గీ॥ దేని కాయల వలన నుదిట్టు మనము।
చవితిపండుగ దినమ్మునఁ భువి నితిను।
మట్టి వల్లేసుమానుల నరసినావె।
నాదుగాదిలి చెలి కాడ మోదమెసఁగ। 146

క॥ స్రీశాకోకచిలుకలతి।
చేతఃకౌతుకముతోడ జెలగుచునుండుం।
ఖ్యాతిమయి నిగుగుచుండిన।
భూతలమునవీని పొందు నాగడస్వశనము॥ 147

వ॥ ఇట్లు వనవిశేషవీక్షణసౌఖ్యాబ్ధినోలలాడుసమయంబున॥ 148

చ॥ తెనలిను కాంతిదిక్కులకుదగ్గఁ నల్లనిఛాయసేయగా।
దనతనుగంధమింతియును దాకిననారలు చచ్చుచుండగా।
దనచను దోయివిశ్వమును తద్దయు విభ్రమము సేయుచుండగా।
జనుచెలినొర్తు గచ్చపొదచాటునఁ గాంచి బలేబలేయనన్। 149

సీ॥ ఉల్లివనములో జోరీగ యుండుపక్కి।
పరగ నత్తలకొలనులో బకముభంగి।

కాఁకినుండుస్వగాలమ్ముకరణినలరి।
యవ్వనపఘనమున్నకుమాజినరసియపుడు॥ 150

గీ॥ గుటకలనుమింగిరొట్టలకోట్లకొలది।
వేసిరోమముల్భూదారవిధమునిక్క।
పొడవగాఁబత్తికాయలబోలుకనుల।
రెప్పవేయకవీక్షించెనప్పుడెలమి॥ 151

గీ॥ గార్ధభముస్వరమునకన్నకడిదివేఱు।
రెట్లధికముగావిన్నసైనట్లుదోఁచె।
మున్నునాచేటచెవులకునెన్నదీని।
స్వరముకాఁబోలునాకొఱచాఁయేమి॥ 152

ఆ॥ దీనిబల్కరింపదిట్టునోకొట్టునో।
మెట్టునొసిగచేతబట్టుకొంచు।
నెగసితన్నునొకడుపగచేతలాగును।
రక్కునొకనుపెట్లునిక్కమిపుడు॥ 153

సీ॥ కలికిమొగంబుశాఖామృగంబునుబోలు,
చెలియకన్నులనూఁడిబిలమునేలు।
కోమలికంఠంబుకొక్కెరలనుదూరు,
చెలిచన్నులుసొరకాయలనుగేరు।
కాంతదేహముచాయకరిరూపమునుమించు,
మెలతకరములుకట్టెలనుబెంచు।

చేడియమధ్యంబుచింతమొద్దునుగోయు,
ముదితస్వరముఖరములనుదోఁయు॥

గీ॥ ఔరయీయందమీచందమవనిపదప।
నాటిక్రొత్తవిధవకైననాస్తికాదె।
వగ్గుబమ్మచేసెగునెయీపగిదిదలప।
యమునిచేసెనితలఁచెదనతివసృష్టి॥ 154

గీ॥ చానగాదిదిజముకోలవానగాని।
యింతిగాదిదియుడుమలదొంతిగాని।
యన్నుగాదిదివలకాటెమన్నుగాని।
కొమ్మగాదిదిబోడిపెద్దమ్మగాని॥ 155

గీ॥ చెలియవదనమిత్తడిసిబ్బిచెన్నుదన్ను।
సఖియకనుబొమల్ధ్వజములసారుగేరు।
మెలతమైచాయబొగ్గులమించునొంచు।
నువిదవడకగాడిదనడమొప్పుదెప్పు॥ 156

క॥ నవకలుపిచుకలబోలును।
నొడలన్నదుమ్మకట్టెలోయననొప్పుం।
నడుమదిఁజెప్పందరమే।
గడుపెద్దగుమద్దిరోలుఁగైవడిదోఁచున్॥ 157

వ॥ ఇట్లాకురూపి సౌందర్యం బభివర్ణింపుచు పిసితఖండంబుడా
సినగృధ్రరాజముం బోలెడాని పజ్జకుడాసి॥ 158

గీ॥ ఇంతిపేరేమికాపురంబేడనడగ।
గొబ్బిపిప్పవన్నులజిగిగ్రుమ్మరిలగ।
బిందువులువర్షధారలై వెడలరాల।
యేరులై పారతెన్నుగుడ్లెఱ్ఱజేసి॥ 159

క॥ తిట్టినతిట్టునుదిట్టక।
తిట్టెనుబారలనుజాపితిన్నగపదివేల।
చట్టువలు బ్రద్ధలైచన।
గట్టాకాముకుల కెందుగలుగవృషనముల్॥ 160

వ॥ అప్పుడుదుర్మార్గుండిట్లనియె॥ 161

గీ॥ పడతినాలాయిచిత్తంబుబట్టియీడ్చె।
నీదుచూపుబరికియింతసమ్మిలేక।
బిర్రబిగిసిచచ్చినబల్లిపిల్లబయిట।
కటికచండాలుడీడ్చెడికరణినకట॥ 162

ఉ॥ కోకిలకించు మైయొరపుకుక్కుటజాలమునొంచుకోపముల్
జీకటిపెంచుహాసమునుజిన్నెలుసన్నెలుజూడప్రాణముల్।
పీకుచునుండనెప్పుడునుబిగ్గగవుంగలిదోపుజూపుమీ।
కాకనువీడుమీపడతిగాళ్ళనుగొట్టినమొద్దుకై వడిన్॥ 163

గీ॥ అతివనినుజూచినంతనెయాపురమని।
పొరలుపొరలుగాతోసంబుపుట్టెనుక్క।
పెట్టుగామాటిమాటికివినుగులేక।
కరముకడుపునొప్పితెరలకరణిధరణి॥ 164

గీ॥ నీదురూపంబుగాంచినవిటుసముండె।
తెరవనీయభిధానంబుదెలియదయ్యె।
తిమ్మనిముగంబుఁజూచినతృటికలోనె।
వెఱ్ఱివిధవయైననుదానిపేరుగనడె॥ 165

గీ॥ ఇటులబ్రార్థించుదుర్మార్గునీసులెత్త।
మాతులకుచేతులనుసాచిముదితయపుడు।
కోర్లదడద్రోచెబాపురెపోతిరంచు।
లెక్కబోక్కెడురక్తంబుగ్రక్కనట్లు॥ 166

క॥ ఈలీలన్నేలబడియు।
దాలేచిమెయితుడుచుకొనితరుణీరమ్మా।
వ్రాలకనికాముకస్యకు।
గోలజ్జాయనుబుధోక్తిధ్రువముగనయ్యెన్ 167

గీ॥ ఇలనుశ్లేష్మంబులోఁబడ్డయీగరీతి।
బరగఁగుడితిలోపలఁబడ్డబల్లిభాతి।
గాలిబోనులోపలఁబడ్డగిరికభంగి।
నావిదనీయందలితమినేనుంటినిపుడు॥ 168

గీ॥ వెఱ్ఱిపట్టినశ్వానంబువిధినిభూతి।
మావహించినమనుజునిరీవిఁబందు।
నిప్పుఁద్రొక్కినప్లవగముచొప్పునిట్టు।
లున్నవాఁడఁగారుణ్యముంచవేల॥ 169

గీ॥ పొలఁతి నేరేడుపువ్వులఁబోలు నీకు
దృష్టిచేతనన్ను నొకింతఁ దేరి చూడఁ
గంటి వేని నేకాలంబు నింట నుండు
పాడిబఱ్ఱెవగిది మూచువాఁడ నిన్ను॥ 170

క॥ నిన్ను మహామారి పగిది
నెన్నఁగఁ జూచుచు నవిరళ ఖిలలో నీకన్
సన్నుతులఁ గుచు నుందును
దిన్నఁగ ను చెప్పఁ గ్రింది తేలు విధమునన్॥ 171

గీ॥ ఇట్లు ప్రార్థింపఁ బెడచెవిఁ బెట్టి యతివ
పక్షిచందానఁ బఱువెత్తి పాడునూతి
లోపలను దాగియుండ లోలోన దుఃఖ
పడుచు దుర్మార్గుఁడు వెడలెఁ బడఁతి కొఱకు॥ 172

ఉ॥ పొలుపగు తుమ్మలార విషముష్టి మహీజములార దీర్ఘపి
చ్ఛిల తరులార గోక్షురక చిత్రక తూదములార సారశా
నిల మదనార్క వర్ణ గుడనింబములార వరాకి యీడు నీ
డలఁగ నిడాగియున్న యెడ దాయక చెప్పరె మీకు మ్రొక్కెదన్

సీ॥ సూచీబిలముఁబోలు సోగసుఁ గన్నుల దాని
వీక్షించినారె జోరీగలార
గార్దభముల దూరు గమన వైఖరి దానిఁ,
బరికించినారె కుక్కురములార

కటిభాగ్గులను గేరు కాయుదీప్తుల దాని
వీక్షించితిరె కాకవితతులార
దధిభాండమున బోలు తలనెరిసిన దానిఁ
జెలఁగి కాంచితిరె కౌశికములార॥

గీ॥ పిక్కిమేకములు కొక్కులు కొక్కరాలు
వాకణంబులు క్రూకీచిక వాలు
దివ్వెయార్చులు కూకటుగువ్వలార
వెలఁదిఁ గానరె రొమ్ముపిల్లి పిల్లలార॥ 174

చ॥ అలము కఁ బారి కిందవిలి హా పతి హా సఖి యంచరణ్యమున్
గలయఁ జరించి కాకముల గద్దల నీక్రియ వేడి వేడి బి
ట్టలుఁగు నీ దేవుఁడా యనుచు నెంతయుఁ బెద్దఁగ గొంతు నెత్తి వా
డిలవిలపింప నశ్రుకణ మేఘలు గాఁ బ్రవహింప నత్తరిన్॥ 175

గీ॥ అతివ నీకవ్వు నాకింపటంచుఁ జేరి
నట్టిపన్నిడ బాయుట న్యాయమా
నీవిఁక ను రాక యున్న నీనిముష మున
చాన్వ గొంతు పిసుకుకొని చచ్చు వాఁడ॥ 176

చ॥ అనియనివార్యమాన మదనానల తప్త శరీరుఁడై మనం
బునఁ గల దుఃఖభారమునఁ బొక్కుచు దిక్కుల నెల్లఁ జూచుచున్
వనమునఁ గాంతగాన మిశవంబు విధంబున వ్రీలి మూర్ఛితుం
గనను శాళికా పదలు గాక సుఖంబు గల్గఁ బోవునే॥ 177

గీ॥ ఇటులదుర్మార్గభూమీశుఁడిలను వారి
నేమిదోచక కుమతి దా నేగిపోరి
వర్గము౯ కీయుదంతంబు బయలుపఱచ
కుంతలు విధవలను జని చూచి వానిఁ॥ 178

సీ॥ భూతంబుపట్టెనీపుగు పాధమునకంచు,
దయ్యాలధర్మాలు తెన్నరి పలికె
వాటంబు హెచ్చెనీపాటచ్చరునకంచు,
వైద్యాలవంగయ్య వరుస నుడివె
గ్రహములు చాలవిరోధితునకటంచు
జోస్యులసుందయ్య సారిది చెప్పె
చప్పఁగాఁ జచ్చెనీశగణోత్తముఁడంచు,
శవములశంభన్న సాటె వడిగ॥

గీ॥ నప్పుడెల్లమ్మగారి పుల్లమ్మయింటి
యాయనిట్టిరుగ్నత చేతఁబోయెననియె
కాదునయ్యమా యిమ్మా విస్సిగాడి కప్పు
డంచుసూరక్కగారి సుబ్బక్క పలికె॥ 179

గీ॥ అపుడు వింతలమారి వీరమ్మగారు
కారణంబును కుమతిని జేరియడిగి
తెలిసికొని రూపినెమకి తెచ్చి రాజు
నెవఁడుఁ బెట్టంగ లేచి వాఁడిట్టులనియె॥ 180

చ॥ ఖరుఁడు నిశాతబాణముల మాటికి మాటికి గ్రుచ్చెనా విభా
కరుఁడు కరంబు నాతపముగా యుఁగఁజొచ్చె నరిష్టగృధ్రజా
తరవములెల్ల దిక్కుల ఘుడాటణమై కడు హెచ్చెనీదృనుం
దరము నుజూడనాకిపుడు తప్పని మృత్యువు వచ్చె భామినీ॥ 181

సీ॥ ఈరీతిఁ బ్రార్థింపసిష్టంపడకయున్న,
కాంతను గడును గంగమ్మగారు
చాడీలసాతాని శాంతాఫలముగారు
తలగొట్లమారి కాంతమ్మగారు
జగడాలజంగమ జయ్యానికమ్మగారు,
చక్కట్లమారి హాజమ్మగారు
మొదలైనవిధవలు మోవవాక్యములాడి,
మెడలు విరిచి యొడంబడఁగఁ జేసి॥

గీ॥ పరిణయముహూర్తము ధ్రువంపఱచి పెండ్లి
పనులనటఁ జేయఁగడఁగిరి బ్రహ్మపెండ్లి
ముడులు పెట్టఁ ద్రెంపఁగ స్త్రీలముండలనఁగ
గొందఱి నొనరించినుగాడె క్షోణియందు॥ 182

క॥ ఆపెండ్లికి భూదివిజులు
రూపాజీవలు దెసలను మోత్రిలు సెలఁగన్
బాపురెయనఁగన్ వచ్చిరి
బాపలనీగల గణికలవలయునె పిలువన్ 183

సీ॥ పెట్టినఁ బెండ్లియుఁ బెట్టకుండిన శ్రాద్ధ,
మనిదయనిర్దయననెకి వారు!
కానుతక్కువనీయక రోసాఁగఁ బచ్చతో,
రణములఁ ద్రెంపుచుఁ బ్రబలు వారు!
మొదటి తాంబూలంబు ముట్టలేదంచుదో,
మ్మిదపయ్యమ్ము నోట్టమెదవు వారు!
మాయయాకెప్పుడు మామూలు శ్వేతంబు,
సంభావనయటంచుఁ జాటువారు॥

గీ॥ తాతముత్తాతల చెమటఁ బొతగిలిన
రోతశాలువంపమున నారూఢి వేసి।
శాస్త్రిభిదలనువచ్చిరచ్చటికి వేడ్క।
వారములలో నమంగళ వార్తరీతి॥ 184

ఉ॥ తట్టెడు బూదిపెట్టితన తాతల శాలువు బోడి బుఱ్ఱకుం
జుట్టికకు ద్రతిన్ జనులుచూచు తెరంగ ననంగవస్త్రిమున్।
గట్టి విచక్షణుండు వలెఁ గ్రంధము పొంకము మీరఁ జంకలో
బెట్టి ముదంబుతోడఁ బృథివీసుమఁ డొక్కఁడు వచ్చె వత్తరీ॥ 186

గీ॥ ఎలమిఁ బుంశ్చలీసుతులు శిష్యులయితెన్ను।
గురువటంచును గొనియాడ గరువు మొప్ప।
లేచి సంభావనకుఁ గేలుఁ జాచె నప్పు
డఖిలదుర్గుణస్థాని పేరావధాని॥ 186

గీ॥ బ్రాహ్మణులకు నొసంగు సంభావనంబు।

వ్యర్థమైన వ్యయము వెలపడఁ దుల్లకును।
క్షేమసిచ్చిన ఫలదము వీంద్రఁ బిఁకత।
మంచుఁ బెద్దలు వేశ్యలనాడమనఁగ॥ 187

సీ॥ వ్రణములకీగలు వ్రాలఁదోలుచుఁ జొరత్తు,
లయలేక చేట తాళంబు వైవ।
లంకపుగాకును గొంకకనములుచుఁ,
బణ్యాంగనయొక తెపాటఁ బాడఁ।
గంటిపును లేనుమేల్కట్టు చేఁదుడుచుచు,
వెట్టిచూపులనోర్తు మిట్టిచూడఁ।
బాదంబుకుంటి చేఁబడుచు లేచుచుఁ గొకతుఁగా,
శివము గొన్న విధానఁ జిందులాడ।

గీ॥ ప్రముకువలెరూ వ్యవిహాయంగము సలిపాన్య।
గాడుతమ పేరుఁ జనుపుచు గంతువైవ।
సీతపండ్లును మలినకోతులవలెఁ
బండ్లనికిలించి నగిరి సభాసదులట॥ 188

సీ॥ నాచాయవీక్షించి యీచాన దండంబు,
పెట్టలేదంచును బేలెనొకఁడు।
ముందుగా నారూత్య మింమఁ బదువలేదు,
పట్టుపట్టెదనంచు వాగెనొకఁడు,
మొన్న నూరేగునప్పుడు గుమ్మమును దాటి,
నిలువఁబడిరటంచుఁ బలికె నొకఁడు।

వీండ్రయింటికిరాత్రివెళ్ళఁగామర్యాద,
చేయనేలేదంచుఁజెప్పెనొకఁడు।

గీ॥ తలకుఁబోగరేకుఁగావుఁదప్పకొక్క।
తేపతలయుంటిపంగాసితీరవన్ని।
రోగములటంచువిటజాతిరూఢిఁజేసి।
గుడగుడాలోచనముఁజేయఁగడఁగెనపుడు॥ 189

గీ॥ గణికనృత్యంబుముగియనాక్షణమునందె।
పురముఁజేరంగమనముత్తరమునొంద।
మానినీమణితోడదుర్మార్గుఁడపుడు।
బంధువర్గంబువెంటరాబయలువెడలె॥ 190

క॥ అతడటుబోవుచునుండగ।
క్షితినొకవైఖానసుండుజీలులుతట్టం।
గుతుకంబునసత్తినిడుకొని।
వెతవచ్చునటుచువచించువిధమునవచ్చెన్॥ 191

క॥ అంగనతోఁగవగూడిన।
తెంగిలిదుర్మార్గురాకవినిపురజనులు।
ప్పొంగుచుమూగిరిచుట్టును।
యెంగిలియాకునకునీగలేతెంచుక్రియన్॥ 192

శా॥ చేరన్వచ్చిరిమొండిగోడకడకన్శీఘ్రంబుదుర్మార్గునిన్।
గూరిరాగోపిసరచక్రవర్తినిఖలున్గోరాజవైవస్వతుం।

ఘోరాకారువిరూపుకుత్సితమతిన్గుంజాంతసంచారునిన్।
దారాయుక్తునిజూడగానుయువతుల్తండోపతండంబులై॥

గీ॥ కొట్టికొట్టకబిడకలగొంతిమోర్తు।
తిట్టితిట్టకమగనినితెరవమోర్తు।
పట్టిపట్టకద్వారంబుపడతిమోర్తు।
కాంతతోనున్నదుర్మార్గుగాంచిరపుడు॥ 194

గీ॥ మొండిగోడపైనిలిచినముదితయొకతె।
పాడుదొడ్డిలోనుండినపడతియొకతె।
బొమ్మజెముడులకడనున్నపొలతియొకతె।
సుదతితోనున్నదుర్మార్గుజూచిరపుడు॥ 195

ఉ॥ కట్టినపుట్టమూడజెయిగాజులమోతలుపిక్కటిల్లగా।
బిట్టురయంబునంజనగ్రేముడికాంతలుసవ్వటాలకుఁ।
జుట్టుపపంక్తిసువ్విసను జావగమోదినపేడముద్దచే।
గొట్టినతిట్టినంగనడుగోమలియొక్కతెదానునివ్వెరన్॥ 196

క॥ రవికుసుమాంబకయొక్కతె।
యువనిందుర్మార్గుమీదనంబకసుమముల్।
మివ్విలంగాబరపెనునీ।
భవనంబురవికుసుమములపాలొననుచున్॥ 197

చ॥ కనుగొనవచ్చిదంపతులగామినియొక్కతెమత్తురాలుగా।
పునవెదజల్లెదాగనకపుష్పచయంబుమనంబులోవలం।

గనకసుమంబులేయనియోగాకశుభావుకసూచనంబులం।
గనియుకప్పినిమందిరముకాంచనసంయుతమావటంచునో॥ 198

వ॥ ఇట్లుదుర్మార్గుండుపౌరులొసఁగ్గు సత్కారంబు లంగీకరించుచు నిజగృహంబునకుం జనియెనప్పడినుండీ వార్తవేల్పుల కెరిం గింపనరిగెనో యనసపరాబ్ధిగ్రుంకె దుర్మార్గునకు నిషేకమువే ళ సూచింపవచ్చిన జోస్యుడన చంద్రుండుదయించెనంత నా రాత్రికుఁరూపిదుర్మార్గులు కేళికాగారంబునకుఁజనిరి తత్క్షణం బుగృహంబగ్ని దగ్ధంబయ్యె జాయాపతులునల్లు లచందంబు నమాడి కృతాంతనిశాంతాతిథులయిరి పిదప సత్ప్రభుండు రాజ్యంబునకువచ్చె ప్రజలుసుమనస్కులైరి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, తపంబుచాలించి తమసతులతోగూడ నిజ పదంబులకేగి సుఖంబున నుండిరని యవివేకి హరిశ్చంద్రున కుజెప్పె॥ 199

గీ॥ ఇలనుదుర్మార్గుకాలమునసెవ్వరేని।
గలరెయనిన్నపుడడిగినకలియుగంబు।
నండునింటింటనూరూరనుందురయ్య।
వేలకొలదియునవియవివేకియనియె॥ 200

వ॥ తరువాత తన సమాగత కారణం బడిగిన యవివేకి యిట్లని యె॥ 201

గీ॥ కలహాపురిగలడొకజన్నిగట్టులుబ్ధ।
నామధేయుడాతడుచిన్ననాటనుండి।

యెరుగడుదినుటబెట్టుటయితరజనుల।
సొమ్ముకాసించుముష్టికిజోలిగట్టు॥ 202

క॥ ఎంతధనముండినసుగా।
పంతయుభోగంబులేకసంభావనకుం।
సంతోషంబునబోవుచు।
వింతికుపెత్తనముబూను పెరచోలైనన్॥ 203

గీ॥ గొడ్డుచచ్చినరాభందుగోర్కెతోడ।
జేరుపగిదినాలుబ్ధుడుచేరునెవ్వ।
రైనచచ్చుటదవచెవిలోనబడిన।
యంతనిల్లునిల్లాలినట్టెవిడచి॥ 204

చ॥ శవమునుజేరిబేరములుసల్పుచుభారముగానదీనికిన్।
నవరసునీయగాదగునునాయముబల్కితిదీనికేగదా।
బవళులురాత్రులుందిరిగిపండెనుబుణ్యమటంచువత్తుని।
య్యవసరమిట్లుసేయగద రయ్యమరొక్కటిచూతుమంచనున్॥

గీ॥ కొత్తకుండదడపగోర్కెనెటకునైన।
నేగికార్యమేమొయెరిగివారి।
తిన్నపైనదానతిష్ఠించియుండును।
గాదుగాచునక్కకరణిధరణి॥ 206

గీ॥ రూకలిచ్చివివాహంబుజేకొనియెడి।
బీదసాదలకడజేరిపెద్దచూపు।

పేర్మిగనవలెననిపీకిపిండిపెట్టు।
బడుగుగొడ్డునుగాకంబుపొడిచినట్లు॥ 207
గీ॥ వెలులవేయునులేదనువేలకొలది।
ధనముగైకొనువిటులనుదార్ఢ్యగర్భ।
ములనుభేధించిమాన్యభూములనులాగు।
వెధవలతొలినోములపంటవేల్పుతండు॥ 208
వ॥ అతనికివెఱ్ఱెమ్మయనుసతిగలదది॥ 209
గీ॥ పతియలసిగీమునకురానబలమహావ।
తిఱ్ఱవతాసిరోమణిగానవిట్టుగొట్టు।
మొత్తుజేరెడులేసిదుమ్మెత్తిపోయు।
బమ్మరాకాసిచందానపైనబడును॥ 210
గీ॥ పందివలెనింటపొర్లాడుబ్లవగమువలె।
గంతులిడుమిడుతవిధముగొంతెమొగురు।
కుక్కబోలెమొరుగుమిత్తిఫక్కిచిందు।
లాడువెఱ్ఱెమ్మనుగడుసమ్మనగనొప్పు॥ 112
ఆ॥ ఔరఔరయంచునట్టహాసముజేసి।
పండ్లుగవ్వగుత్తిపగిదివాలిల।
ముద్దుపీసెమణ్ణుగుద్దులటంచును।
దద్దగుద్దుమాగనిదర్వుబట్టి॥ 212
గీ॥ దాలిగుంటలోనేతులుదాచుచుండు।
కుండలోనగ్గిబెట్టుచువండుచుండు,

కుప్పగాల్చిపేలాలనుకొరుచుండు,
నవనివెఱ్ఱెమ్మతనపేరుసార్థకముగ॥ 213
గీ॥ చెలికిపనిపాటలయెడలతెలివిసున్న।
గానిమగనినిద్దిట్టుటలోనకంచె,
జేసియొగరవేయులయందునెవ్వరేని।
మొదటితాంబూలమీవలెముదితకెపుడు॥ 212
ఉ॥ ఓరిదురాత్మయోరికుజనోత్తమయోవెధవాధవాధమా।
సారములేనియీబ్రతుకుజాలునునింకనుజావవేరనిన్,
మాఱలినంగగొజ్జియలమందలపండువజేతునంచునే,
నేరమువంకవ్రోసతికినిప్పులపూజలుసేయునిశ్చలుల్॥ 213
గీ॥ భర్తనామంబుమానినిపల్కరాదు,
గానబండవెధవముండికట్టెతిండి।
పోతపీనుగవతవాజ్రపేతయగుచు।
నిటులమంగళహారతులిచ్చునెపుడు॥ 214
ఉ॥ రాయనునేడకేగితివిరాయనుజెంతకుజేరవే।
రాయనుబల్కకుంటపొగరాయనుముష్టికినూరివెంటపో।
రాయనుమిరింగటానికెదిరాయనుకావెడునీళ్ళమోదితే।
రాయనుగాళ్ళపట్టగదరాయనుజీటికిమాటిమాటికిన్॥ 215
గీ॥ రోగమేమయినరాదేమిబాగుగాను।
సంధిజనియించియైననుజావవేమి।

కష్టముచేసైననీవిష్ణుకాలుపురికి,
జేరవేమిరాఛీయంచుజెలగితిట్టు॥ 216

ఉ॥ అద్దిరయెంతకాలమునకాయువుదీయకయీనుగండనే,
మొద్దునుగట్టనామెడనుముప్పగదావెలిసామినమ్మికిం,
దద్దయుసంకటంబుగదదగ్ధము జేయుమువీనినంచునే,
పొద్దునబ్రొద్దునుంగనును మొక్కులువేలకొలందిచేయుచున్

గీ॥ పెక్కుతరములనుండియు వెధవలైరి,
మాకులంబుననాచాలురాకపోయె,
తలబరువువదలకపోయెదైననమేల,
చిన్నచూపుచూచెననుచుజెలగితిట్టు॥ 218

ఆ॥ బిడ్డలున్నవారుబిడ్డలగడుగొట్టి,
తిట్టివారుమనసుదీర్చుకొంద్రు,
గొడ్డురాలుగానకోమలిమగనినె,
తిట్టికొట్టిమనసుదీర్చుకొనును॥ 219

ఉ॥ తిట్టుదునాపదంబులనుదిన్నగనెప్పుడుబట్టకున్నచో,
గొట్టుదునిడ్డినిన్ననుగూరిమినెత్తినిబెట్టకున్నచో,
పెట్టుదుచెంపపెట్టులనువేకువజామునలేవకున్నచో,
నెట్టుదునింటనుండినినునేరమువచ్చినకొంచమైననున్॥ 220

గీ॥ ఈవునచ్చినచిటికలోనింపుమీర,
పాడుమంగళసూత్రంబుబారద్రెంపి,

పప్పుబెల్లముగొనివేగపండుగంచు,
గొడ్డులాగుననమలెదమొద్దయోరి॥ 221

వ॥ ఇట్లు తిట్టినతిట్టు తిట్టకుండ నిత్యవ్రతంబుగా విరామము
లేక తిట్టుచుకొట్టుచు తన్నేకొట్టినాడీ కట్టడియంచు రట్టుసే
యుచు నుపపతులు తీసికొని వచ్చిన నానాభరణంబుల గైసే
యుచు భర్తకుమృత్యు సదృశంబై యుండె॥ 222

గీ॥ వెలిచవులెల్లనుమరిగినవెలదిచెంత।
మగడుకాపురమును జేసిమనగలేడు।
దయ్యమొద్దనుబిడ్డలుధరణినెందు।
మనగవింటిమెకంటిమెమనుజనాథ॥ 223

క॥ ఈరీతినాలుమగలున్।
వైరంబులతోడనెప్డువసుమతినున్నన్।
గారాబుకూతురొక్కతె।
వారికిజనియించిమోదవార్నిధిదేల్చెన్॥ 224

గీ॥ పిల్లభూమిపయిబడినవెంటవెంట।
మూడుకాళ్ళముసలికిచ్చిముడినిపెట్టి।
డబ్బులాగవలెనటంచునుబ్బిబేర।
ములనుజాటుచాటునచేయమొదలుపెట్టె॥ 225

క॥ తనభర్తలుబుద్ధిట్టుల।
గనికరమొక్కింతలేకకాన్పునసమ్మం।

బనిసేయుచునున్నాడని।
మనజోక్తినివెఱ్ఱమవినిపుండిపడిపతిఁ॥ 226

క॥ కనియూరయేమిచేసితి।
చెనటీనామొరుకలేకశిశువునుఁజమ్మం।
గనునీపెత్తనమేనా।
యనిపైబడికాళ్ళచేతిననటునిటులతన్నెఁ॥ 227

అ॥ తనివిచనకయంతదండంబుఁగొకలి।
బండలగొనితనకురెండుకరము।
లందుచావుచావుమఁచుబిట్టలయంగ।
గొట్టెగొడ్డుబట్టిగొట్టెఁట్లు॥ 228

ఆ॥ గంటెకాలవేసికసికరముక్కింత।
లేకవాతబెట్టిలేచిపొమ్ము।
నీకుకెలవులేదునీయబ్బగాడితో।
మొత్తుకొమ్మటంచుమోదెమరల॥ 229

వ॥ ఇటులఁగొట్టంబడిన యబ్బుండు తనసతీలలామ పాదంబులపై బడి లేవకకంటనుండి నీరుశరీరంబునుండి రుధిరంబుదొరగ వలపోవుచునిట్టులనియె॥ 230

గీ॥ వినుదురాశపత్తనమందు వెలయునొక్క।
భూసురాగ్రణిధూర్తాఖ్యబొల్చుపుడమి।
కష్టవతినాగయటనికికాంతగలదు।
వారియన్యోన్యరాగంబుపలకమొహగడ॥ 231

వ॥ వారికితొమ్మండుగురు పుత్రికలుగలరానంతానములో॥ 232

సీ॥ ఒకదానిమూకవానికినిచ్చెనొకదాని,
నంధునకిచ్చెననువుగాను।
బధిరవరునకొక్కపడతినిచ్చెనునిండు,
వికలాంగునకునిచ్చెవెలదినొకతె।
కుష్ఠురోగునకిచ్చెకోమలినొక్కతె,
నొకదానివీక్షించివెకలికిచ్చె।
పంగునకిడెనొత్తుబాలనుముదమార,
నొకపుత్రిమండునకొసఁగనిచ్చె।

గీ॥ సాచులకొలందియూకలుసంగ్రహించి।
పెండ్లితాళిదుగట్టినవెనువెంటదోలు।
బరెపిడ్డకుగట్టిగావలుపుగట్టి।
దోలువిధమునవేరాశధూర్తవరుడు॥ 233

వ॥ ఎనమండ్ర పరిణయంబొనర్చి కడపటితొమ్మిదవ పిల్లకు॥ 234

క॥ దంతములురానిపిల్లకు।
దంతములూడిననరుండెతగజోడించుఁ।
మంతనమునదలపోయుచు।
గాంతామణితోడనిల్లుగరకరిబలికెఁ॥ 235

గీ॥ పిల్లకాదునెలలుచనెవృద్ధధవుని।
పెదకసమయమువచ్చెనువెలదియేని।

కీర్తిమెంతకున మ్ముదమొట్టులనిన।
కష్టపతి దానికిమిగులకనలిమదిని॥ 236

గీ॥ నాకుకాసులపేరునునయముకొంటి।
వేనియందైనజచ్చినవానికైన।
నిచ్చికొమ్మను సతిమాటకిచ్చ మెచ్చి।
దేశదేశములనపుడు తిరుగసాగె॥ 237

గీ॥ కడుపుమాంసమునమ్మెడిఘనుడుధూర్త।
డతడుభార్యనువిడనాడియఖిలదేశ।
ములవెదకిగనెనల్లునిముసలివాని।
నీగలోకానబుండునీక్షించినట్లు॥ 238

గీ॥ నీవుసచ్చిననేపెద్దనిదురగొనిన।
పిల్లయీల్గిననిందులోచిల్లిగవ్వ।
రాదుకాటికిబోయినపాణివగిది।
యనుచురెండుగంచులు దెచ్చెనల్లునొద్ద॥ 239

వ॥ ఇట్లుధనంబుచునల్లుని తనవెంటబెట్టుకొని స్వపురంబున కేగి
వివాహప్రయత్నంబులొనరించి ముదిపెండ్లికొడుకుం బల్లకి
నెక్కుమనిన॥ 240

క॥ కడుముదుకడగుటను నొడలు।
తడబడవడకుచును జేతదండముగొనుచుం।
బుడబుజ్ఞపల్లకిజతికెల।
బడనప్పుడుపండుకోతిపగిదిన్ మెరసెన్॥ 241

గీ॥ పెండ్లికూతుచిన్నదిగానభీతిచేత।
కుర్రోమొర్రోలబ్బోయంచుగోలపెట్ట।
నపుడుముత్తైదువులు లేమియరసిపాత।
బోడియమపల్లకినినెక్కవేడుకలర॥ 242

క॥ వారలబరువునవల్లకి।
భోదునవంగిపెటపెటనిముత్తునియలుకాగ।
ధారుణిగూలిరిభర్తయు।
దారయువెధవయును బేడతట్టలపగిదిన్॥ 243

వ॥ ఆనిమిషంబుననే పెండ్లికొడుకేడుకట్లసవారినెక్కి పిదప వా
నిభోగంబుల నత్తమామ లనుభవించిరి కాన మనకట్టిదశ
యబ్బనీవేల బేలవైయుందు నామాటవినుమనిన వెర్రమ్మవి
నదయ్యె॥ 244

గీ॥ ఇటులలుబ్ధుడు వెర్రెమ్మయీసుతెత్త।
పోషసలువుచుండగపిట్ట।
పోషపిల్లిదీర్చెసనగవుత్రినియమ।
భటులుగొని జేర్చిరితమదువత్తనమున॥ 245

క॥ అకటావరాలమూట।
గిటురించియొటకుజనితివిఖేదముచేతన్।
వికలతబొందితినిచ్చట।
పకపకనగుచునొకసారిభాషింపగదే॥ 246

గీ॥ బిడ్డయెడనుగల్గినప్రేమచేత।
గాముగాఁదానివలనగలుఁగఁబోవు।
సొమ్ముకొఱకె వాఁడంతయుసొమ్మసిల్లి।
యకటవిలపించుదశదిశలాలకించు॥ 247

క॥ తనకూతుగొంచులుబ్బుచు।
కనికరపుతలంబుజేరఁగానదువంగం।
గనివెర్రెమ్మవచించెను।
జనెదవటకుపిల్లతోడచయ్యాననుచున్॥ 248

గీ॥ పెద్దవల్లకాటికిబోదుబిడ్డనచట।
పెరుగగానుంతుకోన్నాళ్ళప్రేమవీడు।
మనుచుదానికిబోధించియరిగిశవము।
బూడ్చిదాదలచినధనముపరుగాను॥ 249

వ॥ ఖననంబయి సొంత ఇంటికి వచ్చిన యనంతరంబ॥ 250

క॥ దినదినమునుపిల్లనడిగెడు।
తనభార్యకుబేతభూమిఁదాచితిననుచున్।
వినయంబుగపల్కనిరతి।
జనుచుండుననుదినమెంచసంభావనకున్॥ 251

గీ॥ అదియుభర్తమాటనునమ్మియాత్మజాత।
పెద్దవలిలకెలయందుండివెలదియయ్యె।

రామరుద్రునకంచునురంజిలంగ,
సాగినపిదపనొకనాడుసంధ్యవేళ॥ 252

ఉ॥ శారుడొకండుమార్గమునవచ్చుచవెర్రెమ్మయింటిలోపలం।
గూరిమిభోజనంబడుగగొట్టుచుతిట్టుచువెళ్ళగొట్టగా।
పారకతిన్నపైనతడుబబ్బానగాగనిపొమ్మటంచుశృం।
గారపుకట్టగొట్టిజనకాపురమేడనవల్లకాడనన్॥ 253

గీ॥ ఆవచనమునువెర్రెమ్మయాలకించి।
కూతుకాపురమునునుండెకోర్కెనచట।
గంటివెరామరుద్రునగారమందు।
ననగనేరామరుద్రుండనాత్మభవన।
మందునున్నదనివచించెనవనిసురుడు॥ 254

గీ॥ అయ్యోనాయననీవాయటంచుజేర।
జేరిమృష్టాన్నమునుబెట్టచిన్నపట్టి।
కేమయినభూషణములున్నవేయసంగ।
నత్తబీదవారికెటులమరునగలు॥ 255

క॥ అనిపెక్కువిధంబులపే।
దనుబోలెనటించిబొంకిదానినగల్గై।
కొనిమిన్నందివెసంజనె।
గన్నకైతవులేరివలనగాంచరుధనముల్॥ 256

గీ॥ నెత్తిమాటతోలుబ్ధుండునెలవుఁజేరి।
దివ్వెలేనికంబముభంగి తెరవయుండ।
గారణమడిగికొంపనిష్కారణముగ।
గూల్చివేసితివీవంచుగోలబెట్టె॥ 257

ఆ॥ ఏడకూతురల్లుడేడవచ్చినపిల్ల।
మఱలఁబ్రదుకగలదెమహినినంచు।
చాలుచాలుకూతుసాకునమృతినొంద।
యోగమబ్బెసఖ్యోయువిదఘునకు॥ 258

ఆ॥ ముల్లెపొట్టబెట్టిపోసికొంటివెనీళ్ళు।
టంచునెత్తిమొత్తుకొంచురొమ్ము।
బాదుకొనుచునాల్కబారకోలందిని।
లాగికొనుచునంగలార్చెవాడు॥ 259

క॥ ఆమాటలువినివెఱ్ఱిమ॥
భూమింజితిబేర్చియపైబొందినివిడిచెన్।
జీమంతైనవెరదొరగి।
వ్యామోహంబెట్టికర్తృపడయదుజగతిన్॥ 260

గీ॥ జ్వరముతోడనెవచ్చెడిచలినిబోలె।
నేనునీతోడవచ్చెదనెలతయంచు।
వ్యయములోవ్యయముకలిసివచ్చెననుచు।
కుండునిప్పులమీదవన్నుండెవాడు॥ 261

గీ॥ వారుసచ్చిదయ్యాలయిబట్టినన్ను।
పీకుచుందురుగానతద్భీతివచ్చి।
నాడగరుణింపవేయుననగుచుసూర।
డించిబంచెహరిశ్చంద్రనృపతియపుడు॥ 262

క॥ అనికతనేతరియుక్కతఁ।
జనువొప్పఁగబాదవాలుసాములకెలమిన్।
వినిపించినవారుదనివి।
చనిచనిరంతందమతమసదనంబులకున్॥ 263

సర్వమేకాశ్వాసము,

సంపూర్ణము.

విష్ణుభట్ల సుబ్రహ్మణ్యేశ్వర విరచితము.



ఈ దిగువ పేర్కొనబడిన తేదినాడు కాని అంతకు పూర్వము కాని ఈ పుస్తకము వాపసు చేయవలెను. (తిరిగి ఈయవలెను)

స. 30
ఆధునిక

స-115

రచయిత సుబ్రహ్మణ్యేశ్వరుడు [illegible]
పుస్తకము దుర్మార్గ చరిత్రము.

ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.

END OF
TITLE